ఏడవ రోజు బయ్యన్న పూజ



బయ్యన్న పూజలో ప్రొఫెసర్లు, ఆలయ కమిటీ సభ్యులు

మల్లాపూర్: బీరప్ప స్వామి కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏడవ రోజు గురువారం దేవాలయంలో బయ్యన్న పూజ, తొక్కుడు మైలలు శంకుతీర్థం వంటి కార్యక్రమాలను ఒగ్గు పూజారులు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అర్జున్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ రామ్ షెఫర్డ్, ఎస్‌ఐఎస్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ బండి శ్రీనివాస్, కిషోర్, లక్ష్మీనారాయణ, పాండు, ఫౌండర్ బెల్ల గట్టయ్య, అధ్యక్షులు బక్కయ్య, చైర్మన్ హమాలీ శ్రీను, ప్రధాన కార్యదర్శి చౌదరిపల్లి పర్వతాలు, వైస్ చైర్మన్ సీతాల వీరాస్వామి, బోడ్డు నాగమల్లయ్య, సంయుక్త కార్యదర్శి వస్పరి శ్రీనివాస్, భూమండ్ల శ్రీశైలం, వీరేష్, మల్లేష్, సూర్ణం రాజేష్, కంది రాములు, శ్రీశైల తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి



డీసీకి వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు

మల్కాజిగిరి: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకులు మల్కాజిగిరి సర్కిల్ డీసీని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూ సాయినగర్ సాయిబాబా దేవాలయం వద్ద అసంపూర్తిగా నాలా, రహదారి నిర్మాణం పనులు ఉన్నాయన్నారు. స్థానిక కార్పొరేటర్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఉన్నా సమస్యను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీల్లో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, వర్షాకాలం ప్రారంభం కాకముందే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డీసీని కోరామన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీనియర్ నాయకులు శ్రీనివాస్‌ముదిరాజ్, ధన్‌రాజ్, గణ, నాగరాజు తదితరులు ఉన్నారు.

నాలాల్లో పూడిక పనులు వేగవంతం చేస్తాం



నాలాలో పూడికను పరిశీలిస్తున్న డీఈ మహేష్

మల్కాజిగిరి: నాలాల్లో పూడికతీసే పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని డీఈ మహేష్ అన్నారు. దీన్‌దయాళ్‌నగర్, సంతోషిమానగర్ ప్రాంతాల్లో నాలాను గురువారం ఆయన పరిశీలించారు. మహేష్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందే పూడిక పనులు తీస్తామని, కొన్నిచోట్ల మట్టి తీసుకొని వచ్చి పోసినట్లుగా గుర్తించామన్నారు. ప్రజలు కూడా సహకరించాలని నాలాల్లో చెత్తాచెదారంతో పాటు పరుపులు, కొబ్బరిబోండాలు వంటివి వేయకుండా ఉండాలన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు మహేందర్, రమేష్, నరేందర్ ఉన్నారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న జేఏసీ నేతలు

అల్వాల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ జేఏసీ నాయకులు గురువారం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. 10 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా అల్వాల్ జేఏసీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సురేందర్‌రెడ్డి, పరమేష్ తదితరులున్నారు.

నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు అవకాశమివ్వాలి



కొండల్‌రెడ్డితో ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు

హబ్సిగూడ: నామినేటెడ్ పదవుల్లో తెలంగాణ మలిదశ తొలి ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్‌రెడ్డిని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్ కోరారు. కొండల్‌రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



భాస్కర్ (ఫైల్)

మల్కాజిగిరి: నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ వద్ద విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి చెందిన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కృష్ణసాయినగర్‌లో రమణ అనే వ్యక్తి నూతన ఇంటి నిర్మాణం చేస్తున్నాడు. సీతాఫల్‌మండి రవీంద్రనగర్‌కు చెందిన బియ్యాల భాస్కర్(44) గురువారం సాయంత్రం ఏసీ బిగించేందుకు గోడకు డ్రిల్ చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. తోటి పనివారు స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని, మృతుడు అక్షిత ఇన్‌ఫ్రా కంపెనీలో పనిచేస్తున్నాడని సీఐ తెలిపారు.

అడుగడుగునా అక్రమ నిర్మాణాలు

- గుండ్లపోచంపల్లిలో ఎక్కడ చూసినా ఇంతే..
- నోటీసులతో సరిపెడుతున్న అధికారులు



అయోధ్య చౌరస్తా సమీపంలో సెట్‌బ్యాక్ వదలకుండా నిర్మిస్తున్న ప్రహరీని కూల్చిన మున్సిపల్ అధికారులు

మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు అడ్డూ, అదుపు లేకుండా పోయింది. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి. వీటిని అడ్డుకోవల్సిన అధికారులు, పాలకులు తమ జేబులు నింపుకుని అక్రమార్కులను పోత్రహిస్తూ మున్సిపల్ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాల్సిన మున్సిపల్ కమిషనర్ నామమాత్రంగా నోటీసులు జారీ చేస్తూ తనపని తాను చేస్తున్నట్లు వ్యవహరిస్తున్నాడే తప్ప క్షేత్రస్థాయిలో వాటిని అడ్డుకోకుండా పరోక్షంగా వారికి సహకారం అందిస్తున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే..

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ నగర శివారులో ఉండడంతో ఇక్కడ విల్లాలు, అపార్ట్‌మెంట్‌లు ఎక్కువే.. మరోవైపు మైసమ్మగూడ, కండ్లకోయలో పదుల సంఖ్యలో ఇంజనీరింగ్ కళాశాలలు ఉండడంతో విద్యార్థులు ఉండేందుకు హాస్టళ్లు, వ్యాపార సముదాయాలు పెద్ద ఎత్తున నెలకొన్నాయి. దీంతో మున్సిపల్ పరిధిలో బహుళ అంతస్తులకు, వ్యాపార సముదాయ భవనాలకు మంచి డిమాండ్ ఉండడంతో పెద్ద ఎత్తున కమర్షియల్ భవనాలు, అపార్ట్‌మెంట్లు నిర్మాణం జరిపేందకు బిల్డర్లు, వ్యాపారులు ఆసక్తి చూపుతూ నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరపకుండా అడుగడుగునా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపల్ పరిధిలోని గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, మైసమ్మగూడలో పెద్ద ఎత్తున అపార్టుమెంట్ భవనాల నిర్మాణాలు జరుగుతుండగా బాసిరేగడి, జ్ఞానాపూర్, సుతారిగూడ, అర్కల్‌గూడ గ్రామాల్లో గోదాంలా నిర్మాణ పనులు సాగుతున్నాయి.

నిబంధనలకు నీళ్లు..

బహుళ అంతస్తులు, కమర్షియల్ నిర్మాణాలు, గోదాంల నిర్మాణాలు చేపట్టే వారు నిబంధనల ప్రకారం హెచ్‌ఎండీఏ అనుమతుతులు పొందాల్సి ఉంటుంది. కానీ నిర్మాణదారులు హెచ్‌ఎండీఏ రూల్స్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలంటే సెట్‌బ్యాక్‌లు వదలాల్సి ఉండడం, ప్రభుత్వానికి చలాన్ మొత్తం చెల్లించడం వంటి షరతులతో కూడుకున్న పనిగా భావిస్తున్న బిల్డర్లు స్థానిక ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకుంటున్నారు. దీంతో వారు అంతా తాము చూసుకుంటాములే అని వారికి దీమా ఇస్తూ అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో జీ ప్లస్ 2 అనుమతులు తీసుకుని ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు.



ప్రజాప్రతినిధులను శాంతింపజేయడంతో తిరిగి నిర్మిస్తున్న ప్రహరీ

కాసుల వేటలో పాలకులు, మున్సిపల్ సిబ్బంది..

అక్రమ నిర్మాణాలను అడ్డుకోవల్సిన మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు కాసుల వేటలో పడి అందినంత సంపాదించుకుంటున్నారని, ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ పాలకులు ఓ రేటు, మున్సిపల్ అధికారులు ఓ రేటు నిర్ణయించుకుని అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ఇక అక్రమ నిర్మాణాల విషయంలో అన్ని పార్టీల కౌన్సిలర్లు ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. మున్సిపల్ కార్యాలయంలో శాశ్వత టీపీఓ లేకపోవడం కూడా కొందరు సిబ్బందికి వరంగా మారింది. ఇలా అక్రమ నిర్మాణాలను అడ్డుకుని మున్సిపల్ ఆదాయాన్ని పెంచాల్సిన వారు అన్నీతామై వ్యవహరిస్తూ తమ జేబులు నింపుకుని విహారయాత్రలకు వెళ్తూ జల్సాలు చేస్తూ మున్సిపల్ ఆదాయానికి గండికొట్టడమేంటని, సామాన్యుల వద్ద పన్నులు ముక్కు పిండి వసూళ్లు చేసే అధికారులు అక్రమ నిర్మాణాలను ఎందుకు తొలగించడం లేదని మండిపడుతున్నారు. ఉన్నతాధికారులైనా చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు. ఇటీవల కండ్లకోయ పరిధిలో ఓ గోదాం నిర్మాణానికి మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్లు ఒక్కో రేటు, తర్వాత మున్సిపల్ అధికారులు ఓ రేటు నిర్ణయించుకుని పనులు సాగిస్తున్నారని, అయోధ్య చౌరస్తా సమీపంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కనే ఉన్న ఓ కంపెనీ ముందుగా ఉన్న ప్రహరీ గోడను కాదని స్థానిక పాలకులతో కలిసి రోడ్డు సెట్ బ్యాక్ వదలకుండా మరోమారు ప్రహరీ ఏర్పాటు చేశారు. తొలుత పనులను అడ్డుకుని కూల్చివేసిన మున్సిపల్ అధికారులు అనంతరం పాలకులకు, అధికారులకు అందాల్సిన సొమ్ము అందడంతో తిరిగి చకచకా పనులు సాగించారని, ఈ ఘటనలో ఇరు పార్టీలకు చెందిన ఇద్దరు కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం సైతం చోటు చేసుకున్నట్లు మున్సిపల్‌లో చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ కార్యాలయంలో శాశ్వత టీపీఓ లేకపోవడం కూడా కొందరు సిబ్బందికి వరంగా మారింది. ఇలా అక్రమ నిర్మాణాలను అడ్డుకుని మున్సిపల్ ఆదాయాన్ని పెంచాల్సిన వారు అన్నీతామై వ్యవహరిస్తూ తమ జేబులు నింపుకుని విహారయాత్రలకు వెళ్తూ జల్సాలు చేస్తూ మున్సిపల్ ఆదాయానికి గండికొట్టడమేంటని, సామాన్యుల వద్ద పన్నులు ముక్కు పిండి వసూళ్లు చేసే అధికారులు అక్రమ నిర్మాణాలను ఎందుకు తొలగించడం లేదని మండిపడుతున్నారు. ఉన్నతాధికారులైనా చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.



గుండ్లపోచంపల్లిలోని నీలం చెరువు సమీపంలో అనుమతులు లేని షెడ్లు

భారీ వర్షానికి నేలకొరిగిన చెట్లు

- కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం
- గంటల తరబడి ప్రజలకు తప్పని తిప్పలు



నాచారం భవానీనగర్‌లో కూలిన భారీ చెట్టు





నాచారం భవానీనగర్ రోడ్-3లో ఒరిగిన విద్యుత్ స్తంభాలు

మల్లాపూర్: గురువారం తెల్లావారుజామున కురిసిన భారీ వర్షానికి మల్లాపూర్, నాచారం డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. దీనికి గాలి దూమారం రావడంతో నాచారం డివిజన్ పరిధిలోని భవానీనగర్ రోడ్-3లో రెండు భారీ చెట్లు నెలకొరిగాయి. అంతేగాకుండా విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. దీంతో నాచారంలో విద్యుత్ సరాఫరా నిలిచిపోయింది. కాలనీవాసులు కరెంట్ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాలనీవాసులు జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలిసి విరిగిన చెట్ల కొమ్మలను తొలగించారు. అనంతరం విద్యుత్ అధికారులు నూతనంగా రెండు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు.

ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి


అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్: ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో మిగిలిన ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మాదారం, ఎదులాబాద్‌లో ఐకేపీ ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి అక్కడ ఏర్పాటు చేసిన సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి ఆలస్యం చేయకుండా లారీలలో నింపి రైస్ మిల్లులకు పంపాలన్నారు. ధాన్యం తడిసిపోకుండా తర్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. అప్పుడే సకాలంలో బిల్లులు చెల్లిస్తారన్నారు. కార్యక్రమంలో పౌర సరఫరా శాఖ జిల్లా మేనేజర్ రాజేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



నాణ్యమైన ఇంటర్ విద్యకోసం
చక్కటి వాతావరణంలో క్రమశిక్షణకు మారు పేరైన
నల్లమల్లారెడ్డి జూనియర్ కాలేజ్ లో
BiPC | M.P.C | M.E.C | C.E.C లో
చేరండి, మీ పిల్లలను చేర్పించండి
విశాలమైన భవనంలో చక్కటి క్లాస్‌రూమ్స్,ల్యాబ్స్,లైబ్రరి,ప్లేగ్రౌండ్స్
IIT / NEET / JEE మరియు EAPCET ల్లో కోచింగ్
డే-కం-రెసిడెన్షియల్
బాల బాలికలకు వేర్వేరు హాస్టళ్లు
ఘట్‌కేసర్ మరియు ఉప్పల్ ప్రాంతాలకు బస్ సౌకర్యం కలదు
NALLA MALLA REDDY JUNIOR COLLEGE
DIVYANAGAR College Code : 59369
Near Narapally at 16th KM from Hyderabad to Warangal Highway
Call: 8497999904/05, 9133377095/96

ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కమిటీ రద్దు



కాప్రా: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల పార్టీ మారిన తాజా మాజీ ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నాయకులు పార్టీ వీడినా కేడర్ చేజారకుండా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఉప్పల్ నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారు. సిట్టింగ్ స్థానం అయిన ఉప్పల్ అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడ్డ భేతి సుభాష్‌రెడ్డి ఇటీవల బీఆర్ఎస్‌ను వీడి బీజేపీ గూటికి చేరారు. దీంతో ఆయన హయాంలో వేసిన పాత కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్‌లో అన్ని విభాగాల కమిటీ రద్దు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధ్రువీకరించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాలతో అన్ని కమిటీలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాప్రా, ఏఎస్‌రావు నగర్, చర్లపల్లి, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ, నాచారం, మల్లాపూర్ ఆరు డివిజన్లు ఉన్నాయి. ఈ డివిజన్లలో యూత్, మహిళ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీతో పాటు ఇతర అన్ని పార్టీ అనుబంధ విభాగాలను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అయితే నూతన కమిటీలను మరో నాలుగైదు రోజుల్లో నియమించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకే ఈ పాత కమిటీలను రద్దు చేశారని తెలుస్తోంది. కొత్త కమిటీల్లో పార్టీలో కష్టపడుతున్న వారికి నూతనంగా అవకాశం కల్పించాలనే ఆలోచనలో ఉంది పార్టీ అధిష్టానం. కేడర్‌నంతా సంఘటితం చేస్తూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలంటే భేతి సుభాష్‌రెడ్డి హయాంలో నియమించిన కమిటీలను రద్దు చేసి నూతనంగా కమిటీలను నియమించాలని నిర్ణయించారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూచించినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. వ్యక్తిగత పనులపై కుటుంబ సభ్యులతో గురువారం ఉదయం ఢిల్లీ వెళ్లిన ఆయన శుక్రవారం లేదా శనివారం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఆ తర్వాత పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించి కమిటీలపై చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి పాత కమిటీలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించడంతో పార్టీలో కొందరు నేతలు ఒకింత గందరగోళానికి గురైనా ఎక్కువ శాతం నూతన కమిటీల ఎంపిక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నూతన కమిటీలో చోటు కోసం ఆశావహులు ఎక్కువగానే ఉన్నారు. డివిజన్లలో పార్టీ కమిటీలతో పాటు ఆయా విభాగాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఇతర పోస్టులకు పోటీగట్టిగా ఉన్నట్లు తెలుస్తోంది.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని సాయిబాబా దేవాలయంలో వైశాఖ పూర్ణిమ సందర్భంగా గురువారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అర్చకులు సత్యపండిట్ పూజా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. పూజా కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సుభాష్, మనోహర్, సమ్మారావు, రామక్రిష్ణ, మూర్తి, మల్లికార్జున్, నాగమురళి పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

ఘట్‌కేసర్: కొర్రెముల్ మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి మహిళలతో మాట్లాడారు. పాఠశాల విద్యార్థులకు సకాలంతో స్కూల్ డ్రెస్సులు అందజేయాలని సూచించారు. స్కూల్ డ్రెస్సులు తొందరగా కుట్టడానికి అవసరమైతే నూతనంగా మహిళలను గుర్తించాలన్నారు.

ఇళ్లలో చోరీలు చేస్తున్న నిందితుల అరెస్టు



ప్రభుకుమార్, భాస్కరా శివరాజు

మల్లాపూర్: తాళం వేసిన ఇళ్లను టార్గెట్‌చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను గురువారం నాచారం పోలీసులు అరెస్ట్ చేశారు. నాచారం ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాజమండ్రి కాంతమూరు మండల సంతోష్‌నగర్‌నగర్‌కు చెందిన పలివేల ప్రభుకుమార్(19) రాజమండ్రి క్వారీ మార్కెట్ సుబ్బారావునగర్ కాలనీకి చెందిన ఉప్పులూరి భాస్కరా శివరాజు(24) ఇద్దరూ స్నేహితులు. జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేయడం మొదలు పెట్టారు. మార్చి 14వ తేదీన నాచారం వీరారెడ్డి నగర్ కాలనీలో ఓ ఇంట్లో 7 తులాల బంగారం చోరీకి గురైంది. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు సికింద్రాబాద్ రేల్వే స్టేషన్‌లో అనుమానస్పదంగా తిరుగుతుండగా పోలీసులు పట్టుకున్నారు. తమదైనా రీతిలో విచారించగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. వారి వద్ద ఉన్న 5 తులాల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. వీరి ఇద్దరిపై గతంలో ఎల్బీనగర్, అమలాపురం, దువ్వాడ, రావులపాలెంలో దొంగతనలు చేసి జైలుకు పోయివచ్చినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

మరమ్మతుల కారణంగా కరెంటు ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా బోడుప్పల్‌లోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు సాయినగర్, ఆర్ఎన్ఎస్‌కాలనీ, అమ్మసాని వెంకట్‌రెడ్డి కాలనీ, పద్మావతి కాలనీ, టెలిఫోన్ కాలనీ, బృందావన్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే దేవేందర్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3గంటల నుంచి 4.30 గంటల వరకు అంబేద్కర్‌నగర్, దేవేందర్‌నగర్, గౌతమి నగర్, ఇందిరానగర్, వీరారెడ్డినగర్, కాకతీయ కళానగర్ అన్నపూర్ణ కాలనీ, రాజీవ్‌నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

వివేకానంద ఫీడర్ పరిధిలో..

33/11 కేవీ వివేకానందనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వివేకానందనగర్, మణికంఠనగర్, మహాలక్ష్మినగర్, లెక్చరర్స్ కాలనీ, గ్రీన్ సిటీ కాలనీ, అనాథపురి కాలనీ, భీంరెడ్డినగర్, ఎస్ఐఎస్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ మైలారం స్వామి వెల్లడించారు. అలాగే మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు రాఘవేంద్ర కాలనీ, సాయి మారుతీనగర్, లక్ష్మీనగర్, కేశవ నగర్, గాయత్రీనగర్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.

చెట్ల కొమ్మల తొలగింపుతో..

కుషాయిగూడ: చెట్ల కొమ్మల తొలగింపు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాగారం, మోహత 11 కేవీ ఫీడర్ల పరిధిలో శుక్రవారం కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు చర్లపల్లి సబ్‌స్టేషన్-2 ఏఈ పృథ్వీరాజ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నాగారం ఫీడర్ పరిధిలోని రెడ్డికాలనీ, భగవాన్‌కాలనీ, చక్రిపురం, కట్టింగ్‌కాలనీ, టీచర్స్‌కాలనీ, మారుతీకాలనీ, గాంధీనగర్, మధురానగర్, ద్వారకపురి కాలనీల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కరెంటు ఉండదన్నారు. మోహత ఫీడర్ పరిధిలోని మోహతమోడీ, సిల్వర్‌వోక్ విల్లాస్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు కరెంటు ఉండదన్నారు.

కుషాయిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో..

కుషాయిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సీహెచ్ అర్చన గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గుడ్‌లక్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని అణుపురం, ఎల్ఐజీ-ఏ, బీ పార్టు ప్రాంతాల్లో మధాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు కరెంటు ఉండదన్నారు.

నోమా సబ్‌స్టేషన్‌పరిధిలో..

మల్లాపూర్: నోమా సబ్‌స్టేషన్ పరిధిలోని నర్సింహనగర్ ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నర్సింహనగర్, ఎన్టీఆర్‌నగర్, న్యూ నర్సింహనగర్, అన్నపూర్ణ కాలనీ, లక్ష్మీనగర్, మీర్‌పేట్, శాంతినగర్, సాయిగార్డెన్స్ విద్యుత్ సరాఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు భవానీనగర్, హెచ్‌సీఎల్‌నగర్, కేవీఎల్‌రెడ్డినగర్, ఎస్వీనగర్, మల్లాపూర్ గవర్నమెంట్ స్కూల్, బస్తీ దవాఖానా ఏరియా విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

నాచారం పారిశ్రామికవాడలో..

నాచారం పారిశ్రామికవాడలోని ముతమెటల్ ఫీడర్, హర్యానా స్టీల్ ఫీడర్, పరిధిలో నాచారం ఐడీఏ రోడ్ నంబర్ 9, 12, 13, 15లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నాచారం ఏఈ నాగరాజు తెలిపారు. ఏపీ ఫుడ్ ఫీడర్, టెక్ పార్క్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి ఏపీ ఫుడ్స్ గుడిసెలు, ఐలా కమిషనర్ ఆఫీసర్ రోడ్, చిలుకానగర్ చౌరస్తా వరకు సాయంత్ర 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పలు ఫీడర్ల పరిధిలో..

మల్కాజిగిరి: వినాయకనగర్ సబ్‌స్టేషన్ 11 కేవీ దేవినగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల వలన ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కృపాకాంప్లెక్స్, శ్రీకృష్ణానగర్, సీతారాంనగర్, దేవీనగర్, సైనిక్‌నగర్, రాంబ్రహ్మనగర్ ప్రాంతాల్లో, 11 కేవీ డైట్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఎల్‌బీనగర్, వినాయకనగర్ బ్లాక్-2, దినకర్‌నగర్, నేరెడ్‌మెట్, న్యూ విద్యానగర్, కేశవనగర్, భగత్‌సింగ్‌నగర్ ప్రాంతాల్లో కరెంటు ఉండదని ఏఈ సుమన్ క్రిస్టినా తెలిపారు.

ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ పరిధిలో..

11కేవీ పీబీ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పూలపల్లి బాలయ్య కాలనీ, నవభారత్ కాలనీ తదితర ప్రాంతాల్లో, 11 కేవీ ఈస్ట్ చంద్రగిరి కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు లాల్‌వాణీనగర్, చంద్రగిరి కాలనీ, వినాయకనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

చెంగిచెర్ల ఫీడర్ పరిధిలో..

మేడిపల్లి: 11 కేవీ పెద్దమ్మగుడి ఫీడర్ 33/11కేవీ చెంగిచెర్ల ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల కటింగ్, మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్నాహ్నం 12.30 గంటల వరకు జైశ్రీరాంకాలనీ, కనకదుర్గనగర్, అనుశక్తి నగర్, మనభూమి వెంచర్, బాలాజీ ఎన్‌క్లేవ్, సిరిపురం కాలనీ, గాంధీనగర్, పూసల గోడాన్, పెద్దమ్మగుడి ఏరియాలో కరెంటు ఉండదని విద్యుత్ అధికారులు తెలిపారు.

- 33/11కేవీ చెంగిచెర్ల ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల కటింగ్ కారణంగా 11కేవీ ఎన్ఆర్‌సీ ఫీడర్ పరిధిలో శుక్రవారం మధ్నాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు కబేళా, ఎన్ఆర్‌సీఎం ఏరియాల్లో కరెంటు నిలిపి వేస్తున్నట్లు మేడిపల్లి విద్యుత్ ఏఈ హరినాథ్ తెలిపారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912220571
9912225470 9505507657